# క్రీడాహబ్‌గా తీర్చిదిద్దుతాం

- త్వరలో మహబూబ్‌నగర్‌లో అంతర్జాతీయ క్రీడాపోటీలు
- హైదరాబాద్ తరహా అభివృద్ధి చేస్తా
- ఎక్సైజ్, క్రీడాశాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- జిల్లా కేంద్రంలో ఇంటింటి ప్రచారం



మంత్రి ప్రచారానికి హాజరైన జనం



నృత్యం చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మంత్రికి తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న మహిళలు

మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 16 : మహబూబ్‌నగర్‌ను క్రీడాహబ్‌గా మా రుస్తామని క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో గురువారం మార్నిం గ్ వాక్ చేసి వాకర్స్‌తో మాట్లాడారు. మహబూబ్‌నగర్‌లో పదేండ్లలో చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుట్‌బాల్ గ్రౌండ్, షటిల్ బ్యాడ్మింటన్, బాక్సింగ్ కోసం క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ఇండోర్ స్టేడియం నిర్మించామన్నారు. కేసీఆర్ ఎకో పార్కు లో యోగా షెడ్డు, అతిపెద్ద అర్బన్ జంగల్ సఫారీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. నెక్లెస్‌రోడ్డుపై 3.5 కిలోమీటర్ల మేర నిర్మించిన వాకింగ్ ట్రాక్ వద్దకు, స్టేడియానికి చేరుకునేందుకు ర్యాంప్ ఏర్పాటు చేసి వాకింగ్ చేసే వారికి అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ఉందండాపూర్ నుంచి కృష్ణాజలాలను తీసుకొచ్చి ట్యాంక్‌బండ్‌ను నింపుతామన్నారు. ఐటీ పార్క్ ద్వారా 50వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు..శిల్పారామంలో వాటర్‌రైడింగ్, వేవ్‌పూల్ వంటి అడ్వెంచర్ స్పోర్ట్స్ ను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. దివిటిపల్లి వద్ద హైవే విస్తరణ, భవిష్యత్తులో మహబూబ్‌నగర్, భూత్పూర్, జడ్చర్లను కలిపి గ్రేటర్ మహబూబ్‌నగర్ చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి 12ఏండ్లలో కడితే.. బీఆర్ఎస్ హయాంలో రెండో బ్రిడ్జిని 12 నెలల్లో నిర్మించామన్నారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజివెంకన్న, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్‌యాదవ్, కౌన్సిలర్ రామ్‌లక్ష్మణ్ పాల్గొన్నారు.

**ఎమ్మార్పీఎస్ మద్దతు..**

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపారు. స్టేడియం మైదానం సమీపంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రాయికంటి రాందాస్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన ప్లకార్డులను మంత్రి ఆవిష్కరించారు. బహుజనుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడమే కాకుండా ఆ మహనీయుడి అతి పెద్ద విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్ఠించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అనంతరం 44వ వార్డు రవీంద్రనగర్, 45వార్డు పాతతోటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డుల్లో ప్రజలు మంత్రికి బ్రహ్మరథం పట్టారు. ప్రచార రథం నుంచి మంత్రి ప్రసంగించారు. ప్రతి వార్డును అభివృద్ధి చేశామని, భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. అంతకుముందు రవీంద్రనగర్‌లో ఓ లాండ్రీషాపు వద్ద ఇస్త్రీ చేసి, ఓ హోటల్ వద్ద వేడివేడి వడలు వేశారు. కారు గుర్తు ఓటు వేయాలని కోరారు. అనంతరం పలువురు మంత్రి సమక్షంతో బీఆర్ఎస్ చేరారు. కార్యక్రమంలో గొర్రె కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతయ్యయాదవ్, కౌన్సిలర్ వేదావ్రత్, నాయకుడు చిన్నా, నాయకులు సంగమేశ్వర్, పరమేశ్వర్, అశోక్, అనీల్, చంద్రమ్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల కాంగ్రెస్‌ను బొందపెట్టాలి

- మోసపూరిత గ్యారెంటీలను నమ్మితే నాశనమే
- అభివృద్ధిని చూసి ప్రజలు ఆదరించాలి
- దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



గోపన్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, నవంబర్ 16 : 55 ఏండ్లు అధికారమిస్తే అభివృద్ధిపై సోయిలేకుండా పాలమూరును కరువు జిల్లాగా మార్చి వలసలకు నిలయంగా మార్చిందని, అట్లాంటిది ఇప్పుడొచ్చి ఒక్క అవశామివ్వాలని అడుగడం సిగ్గుచేటని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం మండలంలోని గోపన్‌పల్లి, నార్లోనికుంట, బస్వాపూర్, పెద్దరాజమూర్, నాగారం, బలుసుపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపన్‌పల్లిలో బీటీ రోడ్డుతోపాటు సీసీ రోడ్లు, డ్రైనేజీలు అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చెక్‌డ్యాంలు నిర్మించి భూగర్భజలాలు పెంచేలా చర్యలు తీసుకున్నామన్నారు. పదేండ్ల కిందట సాగునీరు లేక భూములన్నీ బీడుగా ఉండగా, నేడు సంబురంగా రైతు సాగు చేసుకుంటున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని, గ్యారెంటీలేని హామీలతో వచ్చే కాంగ్రెస్, బీజేపీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలకతీతంగా పనిచేశామని, సంక్షేమ పథకం అందని ఇల్లే లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచులు రజితారెడ్డి, హన్మంతు, సరోజ, ఎంపీపీ రమాదేవి, ఎంపీటీసీ ఆంజనేయులు, సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, ముడా డైరెక్టర్ రాజు, రైతుసమితి మండలాధ్యక్షుడు కొండారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు అరుణ, శ్రీనివాస్, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కౌకుంట్ల మండలంలో..**

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల) నవంబర్ 16 : కౌకుంట్ల మండల కేంద్రంతోపాటు పుట్టపల్లి, రాజోళి గ్రామాల్లో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అన్నపూర్ణ, వైస్ ఎంపీపీ సుజాత, మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళారుల రాజ్యం వద్దు

- 55ఏండ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం
- పదేండ్లలోనే బీఆర్ఎస్ హయాంలో ఊహించని అభివృద్ధి
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- రాజాపూర్ మండలంలో ప్రచారం



గుండ్లపొట్లపల్లి గ్రామంలో మాట్లాడుతున్న లక్ష్మారెడ్డి

రాజాపూర్, నవంబర్ 16 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ దళారీరాజ్యం వస్తుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రంగారెడ్డిగూడ, గుండ్లపొట్లపల్లి, బీబీనగర్, చంద్రీగానితండా, యారోనిపల్లి, నాన్‌చెరువుతండా, ఈద్గాన్‌పల్లి, మల్లెపల్లి, ముదిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌తో కలిసి ముమ్మరంగా ప్రచారం నిర్వాహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన లక్ష్మారెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాకముందు రాష్ట్రంలో దళారీలు రాజ్యం ఏలేవారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి 11సార్లు అధికారం కట్టబెడితే చేసింది శూన్యమన్నారు. గతంలో రైతులు ఎరువులు, విత్తనాలు, కరెంట్ కోసం ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి కర్ణాటక ప్రజలు తీవ్రంగా మోసపోయారని, మనం ఆ తప్పు చేయకుండా అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు. గ్రామాల్లో ఊహించని అభివృద్ధి చేశామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. పని చేసే ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ సంపూర్ణ మద్దతు ఇస్తామని పలు గ్రామాల ప్రజలు తెలిపారు. కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ వాల్యానాయక్, డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు బచ్చిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహులు, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, మార్కెట్ కమిటీ డైరక్టర్లు నారాయణరెడ్డి, కృష్ణయ్య, శ్రీశైలం, యూత్‌వింగ్ మండలాధ్యక్షుడు వెంకటేశ్, సర్పంచులు రాఘవేందర్‌రెడ్డి, గోవింద్‌నాయక్, సీప్లీ, అలువేలు, నాయకులు మహిపాల్ రెడ్డి, ఆనంద్‌గౌడ్, వెంకట్‌నాయక్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

- కాంగ్రెస్ వస్తే కరెంట్, సాగునీళ్లు బంద్
- నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి
- కురుమ యాదవులతో ఆత్మీయ సమ్మేళనం

కోయిలకొండ, నవంబర్ 16 : బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన అందుతుందని, కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ పదేండ్లలోనే ఊహించని విధంగా అభివృద్ధి చేశారని నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శేరి వెంకటాపూర్‌లో కురుమయాదవుల ఆత్మీయ సమ్మేళంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన విద్యుత్, సాగునీటితో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. గతంలో పోల్చుకుంటే పంట సాగుశాతం అమోఘంగా పెరిగి రైతులు సంతోషంతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు 3గంటల కరెంట్‌తో 10 హెచ్‌పీ మోటర్లు పెడితే రైతులకు ఆగం చేయడమేనన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి ఇంటికీ అందాయని, పార్టీలకతీతంగా అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. కులవృత్తులకు ప్రోత్సాహం అందిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పాటుపడుతున్నట్లు తెలిపారు. గతంలో పాలించిన కాంగ్రెస్‌కు కురుమయాదవులకు గొర్రెలను అందించాలని ఆలోచన ఎందుకు రాలేదని ప్రశ్నించారు. ఎలాంటి అభివృద్ధి చేయకుండా.. నేడు అభివృద్ధి చేస్తున్న వారికి అడ్డుకునేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతుందన్నారు. పాలమూరు ఎత్తిపోతల పథకంతో మండలంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందుతుందని, కురుమయాదవులు గొర్రెల మేత కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మండలంలోని కేశ్వాపూర్, పారుపల్లి నుంచి కాంగ్రెస్,బీజేపీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పేట సమన్వయకర్త ఎస్.రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణయ్య, రైతుబంధు సమితి కన్వీనర్ మల్లయ్య, వైస్ ఎంపీపీ కృష్ణయ్య, సర్పంచులు మొగులయ్య, నారాయణయాదవ్, ఆంజనేయులుయాదవ్, హన్మంతు, రాములు, నాయకులు విద్యాసాగర్, రవి, నాగయ్య, భీంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సతీశ్, మైబన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

# హ్యాట్రిక్ సీఎం కేసీఆరే

- అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలి
- కాంగ్రెస్ మాటలు నమ్మితే ఆగమైతరు
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఆత్మకూరులో బీఆర్ఎస్‌లో చేరిన 30 కుటుంబాలతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

ఆత్మకూరు, నవంబర్ 16 : కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ముచ్చటగా మూడోసారి కేసీఆరే సీఎం అవుతారని, నవంబర్ 30 ఫలితాలతో ప్రతిపక్షాల దిమ్మతిరగడం ఖాయమని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా బాలకిష్టాపూర్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గోపన్‌పేట, కర్వెన, భావ్‌సింగ్‌తండా, బాలకిష్టాపూర్, మూలమల్ల, పిన్నెంచెర్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే నట్టేట్లో మునుగుతామన్నారు. కేవలం ఓట్ల సమయంలోనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు కనిపిస్తారని, అయిపోయాక మళ్లీ ఐదేండ్ల వరకు అడ్రస్ లేకుండా పోతారన్నారు. ప్రజల మధ్య ఉండి మీ కోసం మంచి చేసే బీఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఆత్మకూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసుకుందామన్నారు. ఎన్నికలు పూరైన నెలరోజుల్లోనే ప్రభుత్వం నుంచి జీవోను తెప్పించి ఆత్మకూరు మండల ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేరుస్తానని చెప్పారు. అనంతరం ఎర్రగొల్లలు దాదాపు 30కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. అదేవిధంగా బాలకిష్టాపూర్, కర్వెన, భావ్‌సింగ్‌తండా, మూలమల్ల, పిన్నెంచెర్ల గ్రామాల్లోనూ పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీయాదవ్, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, లక్ష్మీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరంజని, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, పీఏసీసీఎస్ అధ్యక్షుడు గాడి కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.